సాక్షి
కర్నూలు
బుధవారం । 6 । డిసెంబర్ । 2023



పరివార దేవుళ్లకు పూజలు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ ప్రాంగణంలోని శనగల బసవన్నకు, బయలువీరభద్ర స్వామికి మంగళవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం నైవేద్యాన్ని సమర్పించారు.



సుంకేసులకు ఇన్‌ఫ్లో

గూడూరు: సుంకేసుల రిజర్వాయర్‌కు ఎగువ నుంచి మంగళవారం 1,330 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. ఇందులో కేసీ కాల్వకు 1,325 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.



తగ్గుతున్న క్షయ కేసులు

జిల్లాలో క్షయవ్యాధి తగ్గుముఖం పడుతోంది. వైద్య సిబ్బంది సకాలంలో వ్యాధి గ్రస్తులను గుర్తించి మందులు వాడేలా అవగాహన కల్పిస్తుండంతో సత్ఫలితాలు వస్తున్నాయి. 8లో..

న్యూస్‌రీల్

ఈరన్న హుండీ కానుకల లెక్కింపు



కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

కౌతాళం: ఉరుకుంద ఈరన్న స్వామి హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను మంగళవారం లెక్కించారు. ఆలయ కమిషనర్ వాణి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ నాగరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో కాలక్షేపపు మండపంలో నిర్వహించిన ఈ లెక్కింపులో నగదు రూ.1,31,06,361, వెండి 22.100 కిలోలు, బంగారం 62.10 గ్రాములు ఉంది. ఆదోని దేవదాయశాఖ గ్రూపు టెంపుల్ ఈఓ రాంప్రసాద్, దేవాలయ సిబ్బందితో పాటు ప్రధాన అర్చకుడు ఈరప్పస్వామి, ఉపప్రధాన అర్చకుడు మహాదేవస్వామి, ఆలయ పర్యవేక్షకులు రామ్మోహన్‌రావు, వెంకటేష్, మల్లికార్జున, ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, ఆలయ సిబ్బంది కానుకల లెక్కింపులో పాల్గొన్నారు.

కుడా చైర్మన్ కోట్ల హర్ష పదవీ కాలం పొడిగింపు

కర్నూలు (టౌన్) : కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(కుడా) చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. ఈ ఏడాది ఆగస్టు 5వ తేదీతో ఆయన పదవీ కాలం ముగిసింది. ఆ తేదీ నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయననే చైర్మన్‌గా కొనసాగిస్తూ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వై.శ్రీలక్ష్మి మంగళవారం జీవో 853 జారీ చేశారు.

తేలికపాటి నుంచి మోస్తరు వర్ష సూచన

ఎమ్మిగనూరు రూరల్: ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిస్తే అవకాశం ఉంది. ఈనెల 10వ తేదీ వరకు ఇదే పరిస్థితి ఉంటుందని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం వాతావరణ శాస్త్రవేత్త డాక్టర్ మహదేవయ్య మంగళవాం ఓ ప్రకటనలో తెలిపారు.

ఆశాజనకంగా వ్యవసాయ పంటల ధర

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల ధర ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో పండించిన కందులు ఇప్పుడిప్పుడే మార్కెట్‌కి వస్తున్నాయి. మంగళవారం కందుల ధర కనిష్టంగా రూ.9,269.. గరిష్ట ధర రూ.10,109 పలికింది. వేరుశనగ ధర కూడా పెరుగుతుండటం విశేషం. కనిష్టంగా రూ.3,480, గరిష్టంగా రూ.8,160 పలికింది. ఎండుమిర్చి ధర కనిష్టంగా రూ.4,509, గరిష్టంగా రూ.22,700 ప్రకారం నమోదైంది.

నేడు కూడా పింఛన్ల పంపిణీ

కర్నూలు(అగ్రికల్చర్): ఉమ్మడి కర్నూలు జిల్లాలో డిసెంబర్ నెల వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక పంపిణీని ప్రభుత్వం మరొకరోజు పొడిగించింది. మామూలుగా అయితే 5వ తేదీ వరకు మాత్రమే పింఛన్లు పంపిణీ చేస్తారు. వివిధ కారణాల వల్ల పింఛను తీసుకోని వారు బుధవారం కూడ పింఛను పొందవచ్చని డీఆర్‌డీఏ-వైకేపీ ప్రాజెక్టు డైరెక్టర్ సలీమ్‌బాషా తెలిపారు. మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి కర్నూలు జిల్లాలో 2,45,320 పింఛన్లు ఉండగా 2,43,030.. నంద్యాల జిల్లాలో 2,21,508 పింఛన్లు ఉండగా 2,19,859 పింఛన్ల పంపిణీ పూర్తయింది.

అట్టెకల్లు కొండల్లో చిరుత సంచారం!



చిరుత దాడిలో చనిపోయిన జింక

ఆస్పరి: మండలంలోని అట్టెకల్లు గ్రామ కొండల్లో చిరుత సంచరిస్తోంది. జింకపై దాడి చేసి చంపిన ఆనవాళ్లు కనిపించాయి. మంగళవారం ఉదయం జింక కళేబరం చూసిన గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. మూడు నెలలు క్రితం అట్టెకల్లు కొండలతో పాటు హలిగేర, తురువగల్లు, బైలుపత్తికొండ, యాటకల్లు, కలపరి, ములుగుందం కొండల్లో చిరుతలు సంచరిస్తూ జింకలు, కుక్కలు, మేకలను చంపిన విషయం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు చిరుత జాడ కనిపించడంతో ఆయా గ్రామాల ప్రజలు పొలాల వైపు వెళ్లేందుకు జంకుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుతను పట్టుకోవాలని వారు కోరుతున్నారు.

కరువు రైతుకు ఉపశమనం!

వర్షాభావంతో పంటలను కోల్పోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. త్వరలోనే ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేసి ఉపశమనం కల్పించేందుకు కసరత్తు చేస్తోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 3,73,302 మంది రైతులకు రూ.456.63 కోట్ల పరిహారం అవసరమని మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక సైతం పంపారు.

- ఉమ్మడి కర్నూలు జిల్లాలో 3,73,302 మందికి రూ.456.63 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ
- జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి చేరిన నివేదికలు
- ఈ నెల చివరిలోగా పరిహారం విడుదలకు చర్యలు
- దళారీల ప్రమేయం లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లో జమ
- ఇన్‌పుట్ సబ్సిడీని గణనీయంగా పెంచిన సర్కారు



పత్తికొండ ప్రాంతంలో వానలేక బెట్టపోయిన వేరుశనగ పంట

కర్నూలు(అగ్రికల్చర్): ఈ ఏడాది ఖరీఫ్‌లో నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో ఇటు కర్నూలు, అటు నంద్యాల జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. దీంతో బాధిత రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించింది. జిల్లాల యంత్రాంగం నుంచి వచ్చిన ప్రతిపాదనల మేరకు కర్నూలు జిల్లాలో కర్నూలు రూరల్, తుగ్గలి మండలాలు మినహా మిగిలిన 24 మండలాలు, నంద్యాల జిల్లాలో 6 మండలాలను.. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 30 మండలాలను కరువు ప్రాంతాలుగా గుర్తించింది. నంద్యాల జిల్లాలో బనగానపల్లె, మిడుతూరు, పగిడ్యాల, గడివేముల, బేతంచెర్ల, పాణ్యం మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించింది.

ఉమ్మడి జిల్లాకు రూ.456.63 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ

కరువు మండలాల్లో పంట నష్టంపై ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు ఎన్యూమరేషన్ నిర్వహించారు. కరువు ప్రాంతాలుగా గుర్తించిన 24 మండలాల్లో ఈ-క్రాఫ్ డేటా ప్రకారం 2 హెక్టార్ల వరకు పంట నష్టం నమోదు చేశారు. కనీసం 33 శాతం ఆపైన నష్టం జరిగిన పంటలను పరిగణలోకి తీసుకున్నారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా కర్నూలు జిల్లాలో వ్యవసాయ పంటలు 2,38,231.42 హెక్టార్లలో దెబ్బతిన్నాయి. 2,90,741 మంది పంటలను నష్టపోయినట్లు గుర్తించారు. ఈ రైతులకు రూ.368,36,27,080 ఇన్‌పుట్ సబ్సిడీ అవసరమవుతుంది. జిల్లాలో అత్యధికంగా వర్షాభావం వల్ల పత్తి పంట దెబ్బతినింది. పత్తి 1,63,651.9 హెక్టార్లలో దెబ్బతినగా.. ఇన్‌పుట్ సబ్సిడీ రూ.278.20 కోట్లు చెల్లించేందుకు రంగం సిద్ధమవుతోంది.

నంద్యాల జిల్లాలో...

నంద్యాల జిల్లాలో కరువు ప్రాంతాలుగా గుర్తించిన ఆరు మండలాల్లో 22,812 హెక్టార్లలో వివిధ రకాల పంటలు దెబ్బతిన్నాయి. 27138 మంది రైతులు పంటలను 33 శాతం ఆపైన నష్టపోగా... ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించేందుకు రూ.26.87 కోట్లు అవసరం. ఈ మొత్తాన్ని విడుదల చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. బేతంచెర్ల మండలానికి రూ.11.12 కోట్లు, బనగానపల్లె మండలానికి రూ.4.89 కోట్లు, గడివేముల మండలానికి 1.08 కోట్లు, మిడుతూరు మండలానికి రూ.6.10 కోట్లు, పగిడ్యాల మండలానికి రూ.3.23 కోట్లు, పాణ్యం మండలానికి రూ.41.69 లక్షలు ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు చెల్లిస్తారు. ఈ జిల్లాలో వర్షాభావం వల్ల ఉద్యాన పంటలు దెబ్బతిన లేదని ఆ శాఖ అధికారులు ప్రకటించారు.

ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లింపు ఇలా...

వరి, వేరుశనగ, పత్తి, చెరకు, పసుపు, మిరప, కూరగాయలు,ఉల్లి, పూలు, బొప్పాయి పంటలకు ఎస్‌డీఆర్‌ఎఫ్ మార్గదర్శకాల ప్రకారం హెక్టారుకు రూ.17 వేలు ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లిస్తారు. గతంలో మొక్కజొన్నకు ఎలాంటి పరిహారం లేదు. వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం ఈ పంటకు హెక్టారుకు రూ.12,500 ప్రకారం పరిహారం చెల్లిస్తుండటం విశేషం. జొన్న, సజ్జ, రాగులు, ఆముదం,నువ్వులు, కొర్ర, జనపనార, సామలు, వరిగలు,తెల్లకుసుమలు, పంటలకు రూ.8,500 ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లిస్తారు. పప్పుదినుసుల పంటలు, ప్రొద్దుతిరుగుడు, సోయాబీన్, వాము, పొగాకు పంటలకు రూ.10 వేల ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లిస్తారు. టీడీపీ హయాంతో పోలిస్తే అనావృష్టి, అతివృష్టి వల్ల దెబ్బతిన్న పంటలకు చెల్లించే పరిహారాన్ని వైఎస్‌ఆర్‌సీపీ ప్రభుత్వం గణనీయంగా పెంచింది.

ఉద్యాన రైతులకు సైతం పరిహారం

ఉద్యాన పంటలకు సంబంధించి 36,129 హెక్టార్లలో టమాట, ఉల్లి, ఎండుమిర్చి, పచ్చిమిర్చి పంటలు దెబ్బతిన్నాయి. 55,423 మంది రైతులు ఉద్యాన పంటలను నష్టపోయారు. వీరిని ఆదుకునేందుకు రూ.61.40 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ అవసరమవుతుంది. ఉల్లి పంటను 13,545 మంది రైతులు 8,906 హెక్టార్లు, ఎండుమిర్చిని 37,249 మంది రైతులు 25,035 హెక్టార్లు, టమాట పంటను 3,212 మంది రైతులు 1,441 హెక్టార్లు, పచ్చిమిర్చిని 1,417 మంది రైతులు 737 హెక్టార్లలో నష్టపోయారు.

కర్నూలు జిల్లాలో పంటల వారీగా దెబ్బతిన్న సాగు విస్తీర్ణం హెక్టార్లలో..

సజ్జ	3187.2
మినుము	40.42
ఆముదం	11913.43
పత్తి	1,63,651.9
పెసర	3.84
వేరుశనగ	20,891.28
జొన్న	585.2
జనపనార	129.74
కొర్ర	168.24
మొక్కజొన్న	3269.79
వరి	3830.38
కంది	22,638.46
సోయాబీన్	5528.45
ప్రొద్దుతిరుగుడు	965.66
పొగాకు	423.28

జిల్లాలో మండలాల వారీగా విడుదలయ్యే ఇన్‌పుట్ సబ్సిడీ వివరాలు

మండలం	రైతులు	నష్టపోయిన పంటలు(హెక్టార్లలో)	ఇన్‌పుట్ సబ్సిడీ (రూపాయల్లో)
ఆదోని	21,933	18,497.07	30,77,21,680
ఆలూరు	7,353	7,094.23	10,70,76,190
ఆస్పరి	16,570	16,613.5	26,96,24,210
సి.బెళగల్	13,043	8,048.81	12,86,63,695
చిప్పగిరి	2,633	2,786.46	3,73,56,470
దేవనకొండ	23,581	22,627.42	37,42,88,690
గోనెగండ్ల	15,374	11,507.95	18,58,63,725
గూడూరు	8,855	6,488	7,07,43,345
హాలహర్వి	4,163	4,091.69	6,20,43,090
హొళగుంద	8,819	8,657.38	14,67,08,805
కల్లూరు	11,515	8,372.28	11,85,75,680
కోడుమూరు	13,901	9,592.04	21,81,64,715
కోసిగి	12,230	9,497.4	15,84,58,055
కౌతాళం	17,882	16,247.23	27,45,45,845
కృష్ణగిరి	19,697	15,887.18	21,56,60,785
కర్నూలు అర్బన్	281	153.01	20,10,055
మద్దికెర	6,826	5,775.58	7,04,76,640
మంత్రాలయం	9,239	7,200.38	12,09,70,590
నందవరం	14,726	12,597.26	21,36,54,870
ఓర్వకల్లు	8,185	6,102.86	7,91,56,025
పత్తికొండ	12,919	11,097.84	17,76,55,390
పెద్దకడబూరు	9,962	6,624.89	10,93,55,640
వెల్దుర్తి	16,665	11,670.03	14,19,21,310
ఎమ్మిగనూరు	14,379	11,000.93	18,29,31,580
మొత్తం	2,90,741	2,38,231.41	368,36,27,080

ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ ద్వారా నివేదిక పంపాం



కరువు మండలాల్లో పంట నష్టంపై ఎన్యూమరేషన్ పకడ్బందీగా చేపట్టాం. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా రూపొందించిన నివేదికను మంగళవారం ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ సృజన ద్వారా పంపాం. త్వరలోనే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించే అవకాశం ఉంది. కర్నూలు జిల్లాలో 24 కరువు మండలాల్లో 2,90,741 మంది రైతులకు రూ.368,36,27,080 చెల్లించాలని నివేదిక ఇచ్చాం.

– పీఎల్ వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి, కర్నూలు

జిల్లాలో ‘మిచాంగ్’ ప్రభావం నామమాత్రమే

- ఆరు మండలాల్లో తేలికపాటి వర్షాలు
- వెల్దుర్తిలో అత్యధికంగా 11 మి.మీ వర్షపాతం నమోదు

కర్నూలు(అగ్రికల్చర్): మిచాంగ్ తుపాను ప్రభావం జిల్లాలో అంతంత మాత్రంగానే ఉంది. రబీలో సాగు చేసిన శనగ, జొన్న వంటి పంటలకు వర్షాల అవసరం ఎంతో ఉంది. అయితే, సోమవారం ఉదయం నుంచి మంగళవారం వరకు ఆకాశం మేఘావృతం అయినప్పటికీ ఆరు మండలాల్లో మాత్రమే తేలికపాటి వానలు కురిశాయి. మిగతా మండలాల్లో వర్షాలు లేవు. వెల్దుర్తి మండలంలో 11.0 మి.మీ, కల్లూరులో 7.8 మి.మీ, కర్నూలు అర్బన్‌లో 6.8, కర్నూలు రూరల్‌లో 6.6, ఓర్వకల్లులో 3.2, సి.బెళగల్‌లో 0.2 మి.మీ ప్రకారం వర్షాలు కురిశాయి. జిల్లా మొత్తం మీద సగటున 1.4 మి.మీ, వర్షపాతం నమోదైంది. కాగా రబీలో జిల్లాలో 63,909 హెక్టార్లలో పంటలు సాగు అయ్యాయి.అత్యధికంగా శనగ 42,191 హెక్టార్లలో సాగు అయింది.

నంద్యాలలో కూడా వర్షాలు అంతంత మాత్రమే

నంద్యాల జిల్లాలో కూడా వర్షాలు అంతంత మాత్రమే కురిశాయి. ప్యాపిలి మండలం మినహా జిల్లా వ్యాప్తంగా వానలు పడినా తేలికపాటికే పరిమితం. ఒక్క శ్రీశైలంలో మాత్రం కాస్త భారీ వర్షం కురిసింది. శ్రీశైలంలో 40.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. చాగలమర్రిలో 14.4 మి.మీ, రుద్రవరంలో 12.2 మి.మీ, సంజామలలో 10.4 మి.మీ, మహానందిలో 9.4 మి.మీ, నందికొట్కూరులో 9.2 మి.మీ, డోన్‌లో 8.4 మి.మీ ప్రకారం వర్షాలు కురిశాయి. జిల్లా మొత్తంగా సగటున 5.9 మి.మీ. వర్షపాతం నమోదైంది.

ఎన్నికల నిర్వహణకు సిద్ధం కండి

- ఎన్నికల నోడల్ అధికారులకు జిల్లా కలెక్టర్ సృజన ఆదేశం

కర్నూలు కల్చరల్: సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సృజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు ఆరు నెలల కంటే తక్కువ సమయం ఉందని నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత హడావుడిగా పనులు చేయాలంటే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. దీనిని అధిగమించేందుకు ముందుగానే నోడల్ అధికారులను నియమించామన్నారు. ఎన్నికల నిర్వహణలో తప్పిదాలు జరగకుండా జాగ్రత్త పడాలని ఆదేశించారు. మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి ఖజానా శాఖ ఉపసంచాలకులు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్, డీఈఓ, జిల్లా ఉపాధి అధికారులను నోడల్ అధికారులుగా నియమించామన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు ఒకేసారి జరగనున్నందున ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో 1+5 మంది అవసరమవుతారన్నారు. జిల్లాలో ప్రస్తుతం 2,186 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఆరు నెలల్లో రిటైర్ అయ్యే ఉద్యోగులను ఎన్నికల విధుల్లోకి తీసుకోకూడదన్నారు. . ఎస్పీ కృష్ణ కాంత్ మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాలకు డిజిటల్ రూట్ మ్యాపింగ్‌కు చర్యలు తీసుకోవాలన్నారు. లా అండ్ ఆర్డర్‌కు సంబంధించి ఎలక్షన్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పల్లె నిద్ర కార్యక్రమంలో ఫ్యాక్షన్ గ్రామాలు, హాని కలిగించే ప్రాంతాలను గుర్తించి డీఎస్పీలతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నామన్నారు. ముఖ్యమైన చోట్ల సీసీటీవీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో జేసీ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, అదనపు ఎస్పీ సర్కార్, డీఆర్‌ఓ మధుసూదనరావు, ఈఆర్‌ఓలు, నోడల్ అధికారులు వీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పత్తి కొండ ఆర్డీఓ రామలక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ సృజన, చిత్రంలో ఎస్పీ కృష్ణకాంత్, జేసీ నారపురెడ్డి మౌర్య

ఆ గుండె పదిలం

- ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా రూ. 40 వేల ఇంజెక్షన్
- గుండె జబ్బు బాధితుడికి తృటిలో తప్పిన ప్రాణాపాయం

ఆళ్లగడ్డ: ప్రజల ఆరోగ్య సంరక్షణకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందనేందుకు ఈ ఘటనే నిదర్శనం. ఆసుపత్రుల్లో వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచడంతో పాటు అత్యవసర సమయంలో రోగులకు ఇవ్వాల్సిన విలువైన మందులను కూడా సిద్ధంగా ఉంచుతోంది. గుండె జబ్బు బాధితులకు గోల్డెన్ అవర్‌లో అత్యవసరమయ్యే రూ. 40 వేలు విలువ చేసే ఇంజెక్షన్ వేసి ఓ ప్రాణాన్ని కాపాడారు. ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన మునిస్వామి మంగళవారం ఛాతీలో విపరీతమైన నొప్పి రావడంతో దగ్గరలోని ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లాడు. వెంటనే ఈసీజీ చేసిన సిబ్బంది గుండెల్లో సమస్య ఉందని వెంటనే అంబులెన్స్‌లో కర్నూలు వైద్యశాలకు వెళ్లాలని సూచించారు. అయితే అక్కడే ఉన్న ఓ వ్యక్తి ప్రభుత్వ వైద్యశాలలో గుండె జబ్బుకు మంచి ఇంజెక్షన్ ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు వైద్యశాలకు తరలించగా స్పందించిన సిబ్బంది వెంటనే ఎలాక్సిమ్ - 40 ఇంజెక్షన్ ఇవ్వడం జరిగింది. దీంతో నిమిషాల్లోనే నొప్పి నుంచి కోలుకున్న మునిస్వామి ప్రాణాపాయం నుంచి బయటపడటంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం మరింత మెరుగైన వైద్య పరీక్షల కోసం నంద్యాల వైద్యశాలకు తరలించారు. ఈ విషయం పట్టణంతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశం అయింది. ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా రూ. 40 వేల విలువ చేసే ఇంజెక్షన్లు ఉన్నాయా అని చర్చించుకుంటున్నారు.



ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో గుండెజబ్బు బాధితుడికి ఉచితంగా వేసిన ఇంజెక్షన్ ఇదే

శ్రీమఠంలో అటార్నీ జనరల్



శ్రీమఠం ప్రాంగణంలో ప్రదక్షిణలు చేస్తున్న భారత అటార్నీ జనరల్ వెంకటరమణి

మంత్రాలయం : ప్రముఖ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్రస్వామి బృందవనాన్ని భారత అటార్నీ జనరల్ వెంకటరమణి దంపతులు మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు పూర్వాశ్రమ ద్వితీయ పుత్రిక వివాహం సందర్భంగా మంత్రాలయానికి వచ్చిన వీరు మొదట గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకున్నారు. తర్వాత శ్రీమఠం ప్రాంగణంలో ప్రదక్షిణలు చేసి పీఠాధిపతి ఆశీర్వచనాలు పొందారు. అటార్నీ జనరల్‌కు ఎస్‌ఐ వేణుగోపాల్ రాజు నేతృత్వంలో బందోబస్తు చేపట్టగా శ్రీమఠం అధికారులు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు.

పక్కా ప్రణాళికతో పల్లెల అభివృద్ధి

కర్నూలు(అర్బన్): రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి టి.నాగరాజునాయుడు చెప్పారు. ఈ నేపథ్యంలోనే గత నెల 18న జిల్లాలోని డీఎల్‌పీఓ, ఈఓఆర్‌డీలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించి కమిషనర్ ఆదేశాలను వివరించామన్నారు. క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేసేందుకు మంగళవారం జిల్లాలోని అన్ని మండలాల్లో పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామ పంచాయతీ సమావేశాలు జరిగేవని, ప్రస్తుతం ప్రభుత్వం జారీ చేసిన జీఓ 227 ప్రకారం ప్రతి నెలా సమావేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రతి ఏడాది జనవరి 2, ఏప్రిల్ 14, జూన్ 1, అక్టోబర్ 2వ తేదిన గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఏడాదికి రూ.21 లక్షలకు మించి ఆదాయం ఉన్న గ్రామ పంచాయతీలను డీపీఓ తనిఖీ చేయాల్సి ఉంటుందని, డివిజన్‌లోని అన్ని పంచాయతీలకు డీఎల్‌పీఓలు, మండలంలోని పంచాయతీలను ఈఓఆర్‌డీలు జాబ్‌చార్ట్ ప్రకారం విజిట్ చేయాలన్నారు.



వెల్దుర్తిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ టి.నాగరాజునాయుడు

పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

కొత్తపల్లి: కృష్ణానది పరివాహక ప్రాంతంతో పాటు సంగమేశ్వర ఆలయం, కొలను భారతి క్షేత్రం వెలిసిన కొత్తపల్లి మండలాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని కపిలేశ్వరం వద్ద ఏపీ టూరిజం కేంద్రం ఏర్పాటు, ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాలను మంగళవారం జేసీ పరిశీలించారు. తర్వాత సంగమేశ్వర ఆలయాన్ని చేరుకుని వేపధారు శివలింగానికి విశేష పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంగమేశ్వరాన్ని ఏపీ టూరిజం కేంద్రంగా ఏర్పాటు చేస్తుందని, ఈ మేరకు స్థల పరిశీలన చేశామన్నారు. అదేవిధంగా తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌ను కలుపుతూ 167-కే జాతీయ రహదారి నిర్మాణ వివరాలను, కృష్ణానదిపై నిర్మించే ఐకానిక్ వంతెన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్గమధ్యలో ఎం.లింగాపురం గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో నిత్యావసర సరుకులను అందజేయాలని ఎండీయూ ఆపరేటర్‌ను ఆదేశించారు. జేసీ వెంట ఆర్డీఓ దాసు, తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఆర్‌ఐ జహంగీర్ బాషా, సర్వేయర్ అనూష తదితరులు పాల్గొన్నారు.



సంగమేశ్వరాలయంలో వేపధారు శివలింగాన్ని దర్శించుకుంటున్న జేసీ

ఆర్‌యూ అధికారులపై హైకోర్టు సీరియస్

- వర్సిటీ మాజీ వీసీ, రిజిస్ట్రార్‌లకు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ



కర్నూలు కల్చరల్: రాయలసీమ విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆనందరావు, మాజీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాస్‌లపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నాన్ బెయిలబుల్ వారెంట్‌ను జారీ చేసింది. 2023 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు చేసుకోడానికి ఎంఈడీ కళాశాలకు (అఫ్లియేషన్) గుర్తింపు ఇవ్వక పోవడంతో నందికొట్కూరు శ్రీసాయి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, బ్రాహ్మణకొట్కూరు మదీనా కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ యాజమాన్యాలు కోర్టును ఆశ్రయించాయి. విచారణ దశలో సంబంధిత వర్సిటీ అధికారులు కౌంటర్ వేయక పోగా మంగళవారం కోర్టుకు సైతం హాజరు కాకపోవడంతో న్యాయ స్థానం సీరియస్‌గా పరిగణించింది. కోర్టు ధిక్కరణ కింద వారికి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలని రిజిస్ట్రీని న్యాయమూర్తి ఆదేశించారు. అలాగే జనవరి 6వ తేదీన వారిని కోర్టులో హాజరు పరచాలని సూచించింది. ఈ విషయమై ప్రస్తుత వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుందరానంద పుచ్చ మాట్లాడుతూ ఇప్పటికే కోర్టు ఉత్తర్వులు అమలు చేశామన్నారు. ఈ విషయం స్టాండింగ్ కౌన్సిల్‌కు, ఏపీపీజీసెట్‌కు తెలిపామన్నారు. మంగళవారం వర్సిటీ తరఫున కోర్టులో రెప్రజెంటేషన్ చేయాలనుకున్నామని స్టాండింగ్ కౌన్సిల్ అవసరం లేదని చెప్పడంతో వెళ్లలేదన్నారు. తరువాత కోర్టు వాయిదాకు మాజీ అధికారులు, ప్రస్తుత అధికారులు హాజరై పూర్తి వివరాలు తెలియజేస్తారన్నారు.

శివానందలహరిపై ప్రవచనం

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలో జరుగుతున్న కార్తీక మాసోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా దేవస్థానం పంచసహస్ర వధాని, ప్రముఖ ప్రవచకులు డాక్టర్ మేడసాని మోహన్‌చే శివానందలహరి భక్తితత్త్వంపై మూడు రోజులు ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా మంగళవారం ప్రవచకులతో పాటు దేవస్థానం ఈఓ పెద్దిరాజు, అర్చకస్వాములు, వేదపండితులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రవచకులు మాట్లాడుతూ ఆది శంకర భగవద్పాదులు రాసిన శతాధిక గ్రంథాలలో శివానందలహరి ఎంతో ప్రసిద్ధమైందన్నారు. శంకరుల వారు శ్రీశైలమహాక్షేత్రంలో తపస్సు చేసే సమయంలో ఈ గ్రంథాన్ని రాశారన్నారు.

12న జిల్లా స్థాయి కళా ఉత్సవ్

కర్నూలు సిటీ: ఈనెల 12న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ వసుంధరా దేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, కేంద్రీయ, నవోదయ, రెసిడెన్షియల్ తదితర యాజమాన్యాల స్కూళ్లలో 9, 10, 11, 12 వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు కళా ఉత్సవ్ పోటీలు నిర్వహించనున్నామన్నారు. గాత్రం, శాస్త్రీయ, సంప్రదాయ సంగీతం, తబల, మృదంగం, డ్రమ్స్, వీణ, వయోలిన్, సీతార్, శాస్త్రీయ, జానపద నృత్యం, విసువల్ ఆర్ట్స్-2డీ(ద్వితీయం), 3డీ(త్రిమితీయ), స్వదేశీ బొమ్మలు తయారీ, ఆటలు, డ్రామా-సోలో యాక్టింగ్ వంటి అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. వివరాలకు డైట్ లెక్చరర్స్ పి.జనార్దన్ రెడ్డి(9441324166), ఎ.మనోహర్(9440388236), సి.ప్రభాకర్ బాబు(89851267578)లను సంప్రదించాలన్నారు.

తగ్గుతున్న క్షయ కేసులు

- 2018లో 6,189 మందికి, ఈ ఏడాది ఇప్పటివరకు 4,230 మందికి టీబీ
- 2025 నాటికి గణనీయంగా కేసులు తగ్గించేందుకు చర్యలు
- చికిత్స సమయంలో రోగికి పోషకాహారం కోసం ప్రతినెల రూ.500 చెల్లింపు
- దాతల సహాయంతో నిత్యవసరాల పంపిణీ



క్షయ బాధితులకు నిత్యావసర సరుకులు అందజేస్తున్న అధికారులు

కర్నూలు(హాస్పిటల్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలతో క్షయవ్యాధి తగ్గుముఖం పడుతోంది. జిల్లాలో నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ 2003 మార్చిలో ప్రారంభమైంది. అప్పటి నుంచి ప్రతి 2లక్షల నుంచి 2.5లక్షల జనాభాకు ఒక టీబీ యూనిట్ చొప్పున 9 యూనిట్లు ఏర్పాటయ్యాయి. ఇందులో ఒక సీనియర్ టీబీ సూపర్‌వైజర్, ఒక సీనియర్ ల్యాబ్ సూపర్‌వైజర్ విధులు నిర్వహిస్తున్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను పర్యవేక్షించేందుకు గాను ప్రతి టీబీ సూపర్‌వైజర్‌కు ఒక మోటార్ సైకిల్‌ను అందజేశారు. క్షయ వ్యాధికేసులను గుర్తించేందుకు ప్రతి సీహెచ్‌సీలోనూ ఎక్స్‌రే యూనిట్లను ఏర్పాటు చేశారు. క్షయ వ్యాధిగ్రస్తులకు అందించేందుకు మందులను సిద్ధంగా ఉంచుతున్నారు. దీంతో పాటు పట్టణ ప్రాంతాలైన కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరులలో 8 మంది టీబీ హెల్త్ విజిటర్లు పనిచేస్తున్నారు. క్షయ వ్యాధిని నిర్ధారించేందుకు గాను జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రి, సీహెచ్‌సీలలో రెండు సీబీ నాట్ మిషన్లు, 15 ట్రూనాట్ మిషన్లు ఏర్పాటు చేశారు. ప్రతి ఆరోగ్య కేంద్రంను మైక్రోస్కోప్ సెంటర్‌గా మార్చి టీబీ లక్షణాలున్న వ్యక్తి నుంచి గళ్లను సేకరించి ఇక్కడ పరీక్ష చేస్తున్నారు. ఆ గళ్లలో టీబీ క్రిములుంటే సదరు వ్యక్తికి డాట్ ప్రొవైడర్ ద్వారా మందులు ఇస్తూ క్షయ వ్యాధిని తగ్గించేందుకు 6 నుంచి 8 నెలల పాటు చికిత్స అందిస్తున్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే డాట్ ప్రొవైడర్ ద్వారా మందులు ఇస్తూ చికిత్స ఇవ్వగా 91 శాతం మందికి నయమైంది. ఈ యేడాది క్షయ వ్యాధికి గురైన వారిలో 93 మంది టీబీహెచ్ఐవి, 98 మంది డీఆర్‌టీబీ, 204 మంది చిన్నపిల్లలు ఉన్నారు.

ఇవీ లక్షణాలు..

రెండు వారాలకు మించి దగ్గు ఉన్నా, సాయంత్రం వేళల్లో జ్వరం వస్తున్నా, దగ్గితే గళ్ల పడటం, బరువు తగ్గడం, ఆకలి తగ్గిపోవడం, ఉమ్మిలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉంటే క్షయగా అనుమానించి వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకోవాలి. ఈ మేరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా గళ్ల పరీక్ష, ఎక్స్‌రే తీస్తున్నారు. ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో సీబీనాట్, ఆర్‌టీ పీసీఆర్ పరీక్ష నిర్వహిస్తున్నారు.



జిల్లా క్షయ నియంత్రణ కేంద్రం

ఉచితంగా మందులు

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్షయ వ్యాధి చికిత్సకు మందులు ఉచితంగా అందిస్తున్నారు. వారికి డాట్ ప్రొవైడర్ల ద్వారా 6 నుంచి 8 నెలల పాటు మందులు అందజేస్తున్నారు. వ్యాధి వచ్చిన తర్వాత వైద్యులు సూచించిన విధంగా నిర్ణీత సమయం మందులు వాడకపోతే అది మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ టీబీగా మారుతుంది. దీనికి రెండేళ్ల పాటు మందులు వాడాల్సి ఉంటుంది. రూ.2లక్షల నుంచి రూ.18లక్షల విలువ జేసే ఈ మందులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తోంది. మందులతో పాటు రోగి పోషకాహారం కోసం ప్రతి నెలా రూ.500 చొప్పున అందజేస్తున్నారు. దీంతో పాటు క్షయ వ్యాధి గ్రస్తునికి మందులు మింగించిన పర్యవేక్షకులకు(డాట్ ప్రొవైడర్)లకు రూ.1000 నుంచి రూ.5000 పారితోషికం ఇస్తున్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించిన వైద్యులకు కేసుకు రూ.500ల చొప్పున అందజేస్తున్నారు. క్షయ ఉన్న 4,955 మంది బ్యాంకు ఖాతాలు సేకరించి వారికి ప్రతి నెలా రూ.500 చొప్పున ఈ ఏడాది ఇప్పటి వరకు రూ.98,06,000లను జమ చేశారు.

టీబీ పరీక్షల వివరాలు సంవత్సరాల వారీగా..

సంవత్సరం	పరీక్షలు	బాధితులు
2018	9,262	6,189
2019	20,583	7,803
2020	28,923	4,165
2021	36,194	4,126
2022	46,254	5,264
2023	42,397	4,230

(ఇప్పటివరకు)

కర్నూలు, ఆదోనిలలో సీబీ నాట్ మిషన్లు

క్షయ వ్యాధిని కచ్చితంగా నిర్ధారణ చేసే సీబీ నాట్ మిషన్లు 2016లో కర్నూలు మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేశారు. దీంతో పాటు ఆదోనిలోని ఏరియా హాస్పిటల్‌లో కూడా గత సంవత్సరం ఏర్పాటు చేశారు. ఈ మిషన్ హెచ్ఐవీ రోగుల్లో, ఊపిరితిత్తుల వ్యాధులున్న వారిలో, చిన్నపిల్లల్లో క్షయ, ఎండీఆర్ టీబీని గుర్తించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కర్నూలు మెడికల్ కాలేజీతో పాటు విశ్వభారతి మెడికల్ కాలేజిలకు మూడు ఫ్లోరోసెంట్ మైక్రోస్కోప్‌లను ఇంటర్నేషనల్ యూనియన్ అగైన్స్ట్ లంగ్ డిసీజెస్ అండ్ ట్యూబర్‌క్లోసిస్ సరఫరా చేశారు. ఎండీఆర్ క్షయ కేసులకు చికిత్స చేసేందుకు గాను కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు.

నిక్షయ మిత్ర ద్వారా సరుకులు

నిక్షయ్ మిత్ర ద్వారా కో ఆపరేటివ్, కార్పొరేట్, ప్రజా ప్రతినిధులు, వ్యక్తిగతంగా, పలు రకాల సంస్థలు, ఎన్‌జీవోలు, రాజకీయపార్టీల ద్వారా క్షయ రోగులకు అవసరమైన పోషకాహార కిట్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో 61 సంస్థలు రిజిస్టర్ కాగా వారిలో 135 మంది క్షయ రోగులను దత్తత తీసుకుని పోషకాహారాన్ని అందజేస్తున్నారు.

క్రమం తప్పకుండా మందులు వాడాలి



జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్షయ వ్యాధికి సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాము. ఈ మేరకు డాట్ ప్రొవైడర్ ద్వారా ఈ మందులను వ్యాధిగ్రస్తులు తీసుకుని వాడాలి. వ్యాధినిర్ధారణ అయిన తర్వాత వైద్యుల సూచన మేరకు క్రమం తప్పకుండా వీటిని వాడుతూ ఉండాలి. డాక్టర్ చెప్పేంత వరకు మందులు వేసుకోవడం ఆపకూడదు. అలా ఆపితే మళ్లీ మొదటి నుంచి మందులు ఎక్కువ డోసుతో వేసుకోవాల్సిన ప్రమాదం ఉంటుంది. కావున క్షయ బాధితులు మందులు వేసుకోవడంలో నిర్లక్ష్యం చేయకూడదు.

– డాక్టర్ ఎల్. భాస్కర్, జిల్లా క్షయ నియంత్రణాధికారి, కర్నూలు

గుర్తించకపోతే ఊపిరితిత్తులు దెబ్బతింటాయి



క్షయ వ్యాధిని మొదటి నాలుగు నుంచి ఆరు వారాల్లో గుర్తించకపోతే ఊపిరితిత్తులు గట్టిపడటం, చిన్నరంధ్రాలు ఏర్పడటం, వాయునాళాలు మూసుకుపోవడం జరుగుతుంది. దీనివల్ల బాధితుడు ఊపిరి తీసుకోవడం కష్టంగా మారుతుంది. ఈ కారణంగా అతను నిరంతరం దగ్గుతూనే ఉంటాడు. ఒక్కసారి ఊపిరితిత్తులు దెబ్బతిన్నాయంటే బాగు చేయడం కష్టం. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను కలిసి పరీక్షలు చేసుకుని వ్యాధినిర్ధారణ అయితే క్రమం తప్పకుండా మందులు వాడటం ఉత్తమం.

–డాక్టర్ కె.సువర్ణ, పల్మనాలజిస్టు, కర్నూలు

రైతుల అభ్యున్నతికి తోడ్పడండి



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఆత్మపీడీ వరలక్ష్మి

కర్నూలు(అగ్రికల్చర్): రైతుల అభ్యున్నతికి తోడ్పడాలని, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా రైతులకు సహకరించాలని జిల్లా వ్యవసాయ అధికారి పీఎల్ వరలక్ష్మి ఇన్‌పుట్ డీలర్లకు సూచించారు. జిల్లా వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) కింద 2022-23లో నందికొట్కూరులో ఇన్‌పుట్ డీలర్లకు దేశీ డిప్లమా కోర్సుపై 48 వారాల పాటు వ్యవసాయ పరిజ్ఞానంపై శిక్షణ ఇచ్చారు. పరీక్షలో ఉత్తీర్ణులైన 40 మంది ఇన్‌పుట్ డీలర్లకు మంగళవారం కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ సెమినార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ పీఎల్ వరలక్ష్మి మాట్లాడుతూ డిప్లమా కోర్సు పూర్తి చేయడం ద్వారా రైతులకు చక్కటి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. అడ్డుగోలుగా కెమికల్స్ వినియోగించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఆత్మ డీపీడీ శ్రీలత, విశ్రాంత ఏడీఏ, దేశీ కార్యక్రమ సమన్వయకర్త వీరారెడ్డి, నందికొట్కూరు ఏడీఏ విజయశేఖర్, కర్నూలు ఏడీఏ సాలురెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ వెంకటేశ్వర్లు, ఆత్మ ఏఓ మధుమతి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

పాణ్యం: తమ్మరాజుపల్లె గ్రామానికి చెందిన కుమ్మరి రామచంద్రుడు (37) అప్పులబాధ తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ అశోక్ తెలిపిన వివరాల మేరకు టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తున్న రామచంద్రుడు రెండు సార్లు రోడ్డు ప్రమాదాల బారిన పడటంతో చికిత్స కోసం రూ.4లక్ష వరకు అప్పు చేశాడు. ఈ అప్పులతో ఒత్తిడికి గురై ఇంట్లో ఎవరూ ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. గుర్తించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడికి భార్య వెంకటేశ్వరమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కర్నూలు నగరపాలక సంస్థ

ప్రైడ్ ప్లాజా వెంకటరమణ కాలనీ మున్సిపల్ షాపుల బహిరంగ వేలము ప్రకటన

Registered NO. M - 1977, తేది: 02.12.2023.
కర్నూలు జిల్లా గజిట్ నెం. 112-12-01, తేది: 02.12.2023.

కర్నూలు నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశము తీర్మానము నెం: 259, తేది : 03.06.2023, మరియు తీర్మానము నెం. 334, తేది: 25.11.2023 మేరకు కర్నూలు నగర పాలక సంస్థకు చెందిన " KMC Pride Plaza" వెంకటరమణ కాలనీ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపులు గుడ్ విల్ పద్ధతిన కేటాయించుటకు నిర్ణయించడమైనది. ప్రభుత్వ/ కౌన్సిల్ ఉత్తర్వుల మేరకు క్రింద తెలుపబడిన షాపులను ఆయా తేదీలలో బహిరంగ వేలం ద్వారా కేటాయించుటకు కర్నూలు నగర పాలక సంస్థ కార్యాలయంనందలి ఉ: 11.00 గం॥లకు కౌన్సిల్ హాల్ నందు కమిషనరు గారిచే లేక వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే నిర్వహించబడును.

Sl.No	Date of Auction	Block	Shop No's
1	14.12.2023	Block-1	1 to 18 Shops Ground Floor
2	15.12.2023	Block-1	1 to 18 Shops 1st Floor
3	16.12.2023	Block-2	1 to 4 GF & 1 to 4 FF

BLOCK-I (WITH GOOD WILL)

TYPE-I

S No	Shop No	GF/ FF	Resevation Category	Measurement Length	Breath	Area(in Sq.Mtrs)	Poposed Rent per Month	GST Present (18%)	Total Payable Amount	Security Deposit Amount	Good will Amount	advance Rent	బహిరంగ వేలము నిర్వహించు తేదీ
1	1	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
2	2	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
3	3	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
4	4	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
5	5	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
6	6	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
7	7	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
8	8	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
9	9	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
10	10	GF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	14.12.2023
11	11	GF	ST	5	6	30	6000	1080	7080	24000	900000	0	
12	12	GF	PHC	5	6	30	6000	1080	7080	24000	900000	0	
13	13	GF	BC Nayi Bramhan/ Washemen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
14	14	GF	SC	5	6	30	6000	1080	7080	24000	900000	0	
15	15	GF	TLF/SLF	5	6	30	12000	2160	14160	48000	900000	0	
16	16	GF	SC	5	6	30	6000	1080	7080	24000	900000	0	
17	17	GF	SC	5	6	30	6000	1080	7080	24000	900000	0	
18	18	GF	TLF/SLF	5	6	30	12000	2160	14160	48000	900000	0	
19	1	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
20	2	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
21	3	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
22	4	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	15.12.2023
23	5	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
24	6	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
25	7	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
26	8	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
27	9	FF	Gen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
28	10	FF	SC	5	6	30	6000	1080	7080	24000	900000	0	
29	11	FF	ST	5	6	30	6000	1080	7080	24000	900000	0	
30	12	FF	BC Nayi Bramhan/ Washemen	5	6	30	12000	2160	14160	48000	900000	0	
31	13	FF	SC	5	6	30	6000	1080	7080	24000	900000	0	
32	14	FF	TLF/SLF	5	6	30	12000	2160	14160	48000	900000	0	
33	15	FF	SC	5	6	30	6000	1080	7080	24000	900000	0	
34	16	FF	TLF/SLF	5	6	30	12000	2160	14160	48000	900000	0	
35	17	FF	ST	5	6	30	6000	1080	7080	24000	900000	0	
36	18	FF	SC	5	6	30	6000	1080	7080	24000	900000	0	

BLOCK-II (WITHOUT GOOD WILL)

S No	Shop No	GF/ FF	Resevation Category	Measurement Length	Breath	Area(in Sq.Mtrs)	Poposed Rent per Month	GST Present (18%)	Total Payable Amount	Security Deposit Amount	Good will Amount	advance Rent	బహిరంగ వేలము నిర్వహించు తేదీ
TYPE-II & III													
1	1	GF	Gen	10	6	60	54000	9720	63720	216000	0	648000	
2	2	GF	Gen	15	6	90	81000	14580	95580	324000	0	972000	
3	3	GF	Gen	15	6	90	81000	14580	95580	324000	0	972000	
4	4	GF	Gen	15	6	90	81000	14580	95580	324000	0	972000	16.12.2023
5	1	FF	Gen	10	6	60	54000	9720	63720	216000	0	648000	
6	2	FF	Gen	15	6	90	81000	14580	95580	324000	0	972000	
7	3	FF	Gen	15	6	90	81000	14580	95580	324000	0	972000	
8	4	FF	Gen	15	6	90	81000	14580	95580	324000	0	972000	

వేలములో పాల్గొను పాటదారులు ఈ క్రింది నియమ నిబంధనలు తప్పక పాటించవలెను.

1) వేలము నందు పాల్గొను పాటదారుడు తమ యొక్క గుర్తింపు కార్డులైన ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీ, ప్రాపర్టీ డాక్యుమెంట్స్, సోల్వెన్సీ సర్టిఫికెట్‌తో పాటు సొంత చిరునామాతో అఫిడవిట్ తప్పక సమర్పించవలెను.
2) డాక్యుమెంట్ సమర్పించి గుడ్ విల్ మొత్తం/ సెక్యూరిటీ డిపాజిట్/ రెంట్ అడ్వాన్సు చెల్లించిన తరువాత మాత్రమే వేలము నందు పాల్గొనుటకు అర్హులు.
3) ప్రతి నెల షాపు అద్దె 10వ తారీఖు లోపల జి.యస్.టి.తో కలిపి చెల్లించవలెను. అట్లు చెల్లించని యెడల ఆపై చెల్లించే వారికి రూ. 100/-కి రూ. 3/- వడ్డీతో వసూలు చేయబడును.
4) షాపు రూములు మొదట 5 సంవత్సరములకు కేటాయించబడును. 5 సంవత్సముల తరువాత తదుపరి 3 సంవత్సరముల లీజు కాలము పొడిగించవలెనన్న 5 సంవత్సరములు పూర్తి అవుతున్నప్పుడు, లీజు దారుల అభ్యర్థన మేరకు స్థాయి సంఘం అనుమతితో 33.1/3% అద్దె పెంచుతూ తిరిగి 3 సంవత్సరములకు లీజు కాలము పొడిగించబడును. మీ యొక్క అభ్యర్థన మేరకు ప్రతి 3 సంవత్సరములకు ఒకసారి పాత బాడుగపై 33.1/3% పెంచుతూ బాడుగ నిర్ణయించబడును. (లేక) చుట్టుపక్కల షాపుల యొక్క ప్రివ్యాలింగ్ రెంట్‌ను పరిగణలోనికి తీసుకొని బాడుగ నిర్ణయించబడును.
5) తేదీ కనబరచకుండా ఖాళీ చెక్‌లు 8 నెం.లు ధృవీకరించి (సంతకం చేసి ఇవ్వవలెను)

గమనిక: వేలము యొక్క షరతులు మరియు వేలము యొక్క వివరణల కొరకు ఆఫీస్ పనివేళలయందు సంబంధిత రెవిన్యూ అధికారి లేక సంబంధిత అధికారులను రెవిన్యూ విభాగము కర్నూలు నగర పాలక సంస్థ నందు సంప్రదించవలెను.

సం/- కమీషనరు,
కర్నూలు నగర పాలక సంస్థ, కర్నూలు

కుటుంబంపై అలిగి.. అడవిలోకి వెళ్లి

- దారి తప్పిన యువతి
- సెల్ సిగ్నల్ ఆధారంగా రక్షించిన పోలీసులు

ఆత్మకూరురూరల్: కుటుంబ పెద్దలపై అలిగిన ఓ యువతి అడవిలోకి వెళ్లి దారి తప్పిపోయింది. సకాలంలో పోలీసులు స్పందించడంతో క్షేమంగా ఇంటికి చేరుకుంది. ఈ ఘటన ఆత్మకూరు మండలం ముష్టేపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ గ్రామానికి చెందిన ఓ యువతికి తల్లిదండ్రులు లేరు. సమీప బంధువుల సంరక్షణలో ఉంటున్న ఆ యువతికి ఓ వివాహ సంబంధం కుదిరింది. అయితే వరుడి గ్రామం దూరంగా ఉందని, సొంత వారిపై మమకారంతో ఆ యువతి ఆ సంబంధాన్ని నిరాకరించింది. అయితే పెద్దలు మంచి సంబంధం అంటూ నచ్చజెప్పుతుండటంతో ఇష్టంలేని పెళ్లి చేస్తారన్న భయపడి మంగళవారం తెల్లవారు జామున ఎవరితో ఏమి చెప్పకుండా సమీపంలో ఉన్న నల్లమల అడవుల్లోకి వెళ్లింది. అలా పోతూపోతూ దారి తెలియక వెనకు రాలేక ఐదారు కిలో మీటర్లు అడవి లోపలికి చేరుకుంది. చివరకు భయపడి తన వద్ద ఉన్న సెల్ ద్వారా కుటుంబసభ్యులకు తన స్థితిని వివరించింది. దీంతో వారు జరిగిన విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసి రక్షించమని కోరారు. దాంతో ఆత్మకూరు ఎస్‌ఐ కృష్ణమూర్తి తన సిబ్బందితో ఆమె సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గుర్తించే ప్రయత్నం చేశారు. అయితే అది మైదాన ప్రాంతంలోని శ్రీపతిరావుపేట ప్రాంతాన్ని చూపడంతో కొంత గందరగోళ స్థితి నెలకొంది. ఎస్‌ఐ ఆ యువతితో నేరుగా మాట్లాడి ఆమె వెళ్లిన మార్గాన్ని తెలుసుకుని ఆ ప్రాంతానికి తన వాహనంలో వెళ్లారు. పోలీస్ వాహనం సైరన్ మోగిస్తూ వెళుతూ ఆ సౌండ్ యువతికి వినిపిస్తుందా లేదా అని నిర్ధారించుకుంటూ ఆమె ఉన్న సమీపానికి చేరుకున్నారు. అక్కడ నుంచి పోలీసులు విజిల్ ఊదుతూ వెళ్తూ యువతి గుర్తించి పోలీసులను చేరుకుంది. దీంతో అరణ్యంలో అబల ఆర్తనాదం ఎపిసోడ్ సుఖాంతమైంది. సకాలంలో స్పందించి యువతిని రక్షించిన ఎస్‌ఐ క్రిష్ణ మూర్తి, పోలీసు సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

వ్యక్తి బలవన్మరణం



మృతుడు చాకలి మధు శేఖర్

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని పుల్లగుమ్మికి చెందిన చాకలి మధుశేఖర్(32) బలవన్మరణానికి పాల్పడ్డాడు. రజక వృత్తితో పాటు వ్యవసాయం చేసుకుని జీవించే అతనికి రూ.5లక్షల వరకు అప్పులున్నాయి. దీనిని ఎలా తీర్చాలనే బెంగతో మద్యానికి బానిసయ్యాడు. సోమవారం భార్య లక్ష్మీదేవి పొలం పనికి వెళ్లిన తర్వాత ఇంట్లో ఉరివేసుకున్నాడు. సాయంత్రం ఇంటికి తిరిగొచ్చిన భార్య భర్తను విగతజీవిగా చూసి చుట్టుపక్కల వారి సహాయంతో కిందకు దించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై ఎస్‌ఐ చంద్రశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి కుమారుడు, కుమార్తె ఉన్నారు

జీవితంపై విరక్తి చెంది..

సంజామల: ఆల్వకొండ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్‌ఐ ప్రతాప్ తెలిపిన వివరాల మేరకు... ఆల్వకొండకు చెందిన కొత్తమిద్దె రామకృష్ణ (40) రెండు రోజుల క్రితం నుంచి కనపడడం లేదు. కుటుంబ సభ్యులు, బంధువులు అంతటా గాలించినా ఆచూకీ లభించలేదు.సోమవారం సాయంత్రం గ్రామ సమీపంలోని బావి దగ్గర రామకృష్ణ చెప్పులు, టవాలు, తదితర వస్తువులను గుర్తించిన గ్రామస్తులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు గ్రామస్తులు సహాయంతో బావిలోని నీటిని ఆయిల్ ఇంజిన్‌తో బయటికి తోడగా మృతదేహం లభ్యమైంది. రామకృష్ణ కుటుంబ సమస్యలతోపాటు అప్పులు అధికంగా ఉండడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. మృతినికి భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రతాప్ తెలిపారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కోడుమూరు: విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మంగళవారం మృతి చెందాడు. సెంట్రింగ్ పనులకు వెళ్లగా ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే.. కోడుమూరు పట్టణానికి చెందిన సెంట్రింగ్ కార్మికుడు బోయ రామకృష్ణ (38) మండలంలోని వర్కూరు ఎస్సీ కాలనీకి చెందిన రాజుతో కలిసి ముడుమలగుర్తి గ్రామంలో సెంట్రింగ్ పనికి వెళ్లాడు. అక్కడ కురువ చంద్రప్ప అనే వ్యక్తికి సంబంధించిన ఇంటిపై భాగంలో ఉన్న విద్యుత్ తీగలు పనిచేస్తుండగా తగిలాయి. ఈ ఘటనలో బోయ రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా, రాజు తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు గాయపడిన క్షతగాత్రుడిని కోడుమూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య గోకారమ్మ, ఒక కొడుకు, కూతురు సంతానం. సంఘటనా స్థలానికి చేరుకున్న కోడుమూరు పోలీసులు, విద్యుత్ శాఖ అధికారులు వివరాలు పరిశీలించారు.



విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బోయ రామకృష్ణ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

గూడూరు రూరల్: బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. పర్ల గ్రామ సమీపంలో మంగళవారం ఈ ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే.. కోడుమూరు మండలం వెంకటగిరికి చెందిన గిరిబాబు (32) భార్యను చూసేందుకు కల్లూరు మండలం పర్ల గ్రామానికి బైక్‌పై తెల్లవారుజామున బయలుదేరాడు. కె.నాగలాపురం మీదుగా వెలుతుండగా పెద్ద వంక వద్ద బైక్ అదుపుతప్పి బండరాయిపై పడ్డాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఐ సోమ్లానాయక్ ప్రమాద స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



గిరిబాబు మృత దేహాన్ని పరిశీలిస్తున్న ఎస్‌ఐ సోమ్లానాయక్